పెళ్లి బృందం బస్సును ఢీకొన్న కంటైనర్

- 30 మందికి గాయాలు

ప్రజాశక్తి - కోటనందూరు(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా తునిలో పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సును కంటైనర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో 30 మంది గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... తొండంగి మండలం దానయ్యపేట, యు కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామాలకు చెందిన 55 మంది తునిలో జరిగిన వివాహానికి ప్రయివేటు బస్సులో పెళ్లి వివాహం అనంతరం అదే బస్సులో తిరుగు పయనమయ్యారు. తుని జాతీయ రహదారిలో రాజులు కొత్తూరు గ్రామ సమీపానికి వచ్చే సరికి వెనుకనుంచి బస్సును కంటైనర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు పక్కకు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 30 మంది గాయపడ్డారు. వారిని హైవే అంబులెన్స్ లో తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసుల వెంటనే అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పిడుగుపాటుకు యువరైతు మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం (మర్కాపురం జిల్లా)

పిడుగుపాటుకు యువరైతు మృతి చెందిన ఘటన యర్రగొండపాలెం మండలం చెన్నరాయుడుపల్లిలో చోటుచేసుకుంది. మరో వ్యక్తి స్వల్పంగా గాయపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు. చెన్నరాయుడుపల్లి గ్రామానికి చెందిన పోరెడ్డి చెన్నకేశవులు (32), దేటివేని కేశవులు పొలంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో చెన్నకేశవులు అక్కడికక్కడే మృతి చెందారు. స్వల్పంగా గాయపడిన దేటివేని కేశవులును చికిత్స నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు చెన్నకేశవులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. యర్రగొండపాలెం ఎస్ఐ ఎం దేవకుమార్ ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మృతులు నేహా, రమాదేవి (ఫైల్)

మెల్‌బోర్న్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- విశాఖకు చెందిన అత్తాకోడళ్లు మృతి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నానికి చెందిన అత్తాకోడళ్లు రమాదేవి (67), నేహా (33) ప్రాణాలు కోల్పోయారు. పాయింట్ కుక్ ప్రాంతంలోని బోర్డ్‌వాక్ బౌలేవార్డ్, ఐన్నిస్‌ఫైల్ డ్రైవ్ కూడలిలో రాత్రి 9.40 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన రమాదేవి, నేహా అక్కడికక్కడే మృతిచెందారు. కారు డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. మృతురాలు రమాదేవి విశాఖకు చెందిన మాజీ విడిసిఎ జాయింట్ సెక్రటరీ జిటి.ప్రసాద్ భార్య కాగా, నేహా ఆయన కోడలు. ఓ శుభకార్యంలో పాల్గొనేందుకు భార్యతో కలిసి ప్రసాద్ ఆస్ట్రేలియాకు వెళ్లారు. ఆయన కళ్లముందే ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై మెల్‌బోర్న్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను భారత్‌కు తరలించి విశాఖపట్నంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాలు సుమారు పది రోజుల తర్వాతనే విశాఖకు చేరుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతురాలు నేహాకు ఇద్దరు చిన్నారులున్నారు.

తక్షణమే కరువు ప్యాకేజీ

- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికతో రైతులకు భరోసా కల్పించాలి
- పల్నాడు జిల్లాలో కరువు అధ్యయన పర్యటనలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పాలపాడులో దెబ్బతిన్న మిర్చి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పంటలు సాగు చేయని రైతు కుటుంబాలకు రూ.పది వేల చొప్పున, పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. కరువు పరిస్థితులపై అధ్యయనంలో భాగంగా ప్రభాకరరెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.హరిబాబు, జిల్లా కార్యదర్శి జి.విజయకుమార్ తదితరుల బృందం గురువారం నరసరావుపేట, రొంపిచర్ల మండలంలోని పాలపాడు, ఇక్కుర్రు, అల్లూరివారిపాలెం, రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు, మాచవరం, మర్రిచెట్టుపాలెం, రొంపిచర్ల తదితర గ్రామాల్లో పర్యటించింది. పంట పొలాలను పరిశీలించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంది. అనంతరం నరసరావుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో మీడియాతో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సాగునీరు లేక కొద్దిపాటి వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో కంది, మిరప, పత్తి పంటలు సాగు చేశారని అన్నారు. పశువులకు మేత కొరత ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో 55 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రత్యేక ప్యాకేజీ సాధించాలని డిమాండ్ చేశారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో దేవాదాయ భూముల్లో పంట లేదని ముందస్తు కౌలు చెల్లించి నష్టపోయామని రైతులు వాపోయారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతులు, ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, ఎం.హరిబాబు మాట్లాడుతూ వాతావరణ ఆధారిత, దిగుబడి ఆధారిత అనే తారతమ్యం లేకుండా రైతులందరికీ ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పశువులు, జీవాల కొనుగోలుకు రైతులకు రుణాలు మంజూరు చేసి 90 శాతం రాయితీ కల్పించాలని, పశువులకు ఉచిత వైద్యం, దాణా అందించాలని కోరారు. రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు. తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన రుణ ప్రణాళిక రైతాంగానికి ప్రయోజనం చేకూర్చేలా లేదని, దానిని సవరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆరుతడి పంటల సాగుకు ప్రభుత్వం రాయితీపై ఇచ్చిన మినుము, కంది, పెసర తదితర పంటలకు రెండు తడులు నీరు అందాలని కోరారు.

రైతుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వర రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో నాని అంత్యక్రియలు

- నివాళులర్పించిన మంత్రులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ లాంఛనాలతో పూర్తయ్యాయి. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద ఉన్న సొంత స్థలంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. వందలాది మంది అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చారు. ఆళ్ల నాని అకాల మృతి పట్ల రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరులోని నాని నివాసానికి చేరుకున్న లోకేష్.. ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి తరపున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఆళ్ల నాని మృతి అత్యంత బాధాకరమన్నారు. ఆయన డిప్యూటీ సిఎంగా ఉన్న సమయంలో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత విమర్శలకు దూరంగా, హుందాతనంతో వ్యవహరించేవారని తెలిపారు. కరోనా సమయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని గుర్తుచేశారు. నాని భౌతికకాయాన్ని రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, ఎంపి పుట్టా మహేష్‌కుమార్, డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ ఎంజె అభిషేక్‌గౌడ, ఎస్‌పి కె ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకట్రాజు, సొంగా రోషన్‌కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్సీలు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

నాని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నారా లోకేష్

పరీక్ష ద్వారానే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పశుసంవర్థక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (విఎఎస్) పోస్టుల భర్తీకి రాత పరీక్ష ద్వారా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ప్రతిభ ఆధారిత ఎంపికకు బదులుగా ఎపిపిఎస్‌సి నిర్వహించే పరీక్ష ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సెప్టెంబరు 13, 14 తేదీల్లో జారీ చేసిన సంబంధిత ఉత్తర్వులను రద్దు చేసింది. తదుపరి నియామక ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని సాధారణ పరిపాలన శాఖ, ఎపిపిఎస్‌సి కార్యదర్శి, పశుసంవర్థక శాఖ సంచాలకుడిని ప్రభుత్వం ఆదేశించింది.

2027 మార్చి నాటికి ఇసిఆర్‌ఎఫ్ డ్యామ్ పనుల పూర్తి

- ఇసిఆర్‌ఎఫ్ పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - పోలవరం

ఇసిఆర్‌ఎఫ్ డ్యామ్ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రాజెక్టులో ఇసిఆర్‌ఎఫ్ డ్యామ్ నిర్మాణ పనులను మంత్రి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసిఆర్‌ఎఫ్ డ్యామ్‌కు సంబంధించి గ్యాప్-1 పనులు 49 శాతం, గ్యాప్-2 పనులు 43 శాతం పూర్తయ్యాయన్నారు. కుడి కనెక్టివిటీ పనులను ఈ నెలాఖరు నాటికి, ఎడమ కనెక్టివిటీ పనులను నవంబర్ నాటికి పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. కుడి, ఎడమ గట్ల అనుసంధాన పనులను రూ.536 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు గౌరవ సలహాదారులు ఎం వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, మేఘా అధికార ప్రతినిధులు అంగర సతీష్, గంగాధర్, మురళి పమ్మి, జలవనరుల శాఖాధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులో మట్టి, రాయి నాణ్యత, తేమ శాతంను పరిశీలిస్తున్న సి ఎస్ఎంఆర్ఎస్ నిపుణులు

కొనసాగిన సిఎస్ఎంఆర్ఎస్ బృందం పరీక్షలు

సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సిఎస్ఎంఆర్ఎస్) నిపుణుల బృందం రెండో రోజు గురువారం పోలవరం ప్రాజెక్టులో ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఇసిఆర్‌ఎఫ్) నిర్మాణ ప్రాంతంలో పరీక్షలు నిర్వహించింది. సిఎస్ఎంఆర్ఎస్ బృందం నిపుణులు హరీంద్ర ప్రకాశ్, దీపముద్ర నాయక్, గౌరవ్ పాండే తదితరులు ఇసిఆర్ ఎఫ్‌లో 350 మీటర్ల నుంచి 800 మీటర్ల మధ్య ఎంత వరకు నీరు ఇంకుతుంది, నేల గట్టిదనం ఎంత ఉంది అనే దానిపై పరీక్షించారు. ప్రాజెక్టులో మట్టి, రాయి నాణ్యత, తేమ శాతం పరిశీలించారు. డెన్సిటీ, పర్మిటబిలిటీ, కోర్ టెస్టులు నిర్వహించారు. ఇందులో ఇసిఆర్‌ఎఫ్ వద్ద నీరు ప్రవహించే వేగాన్ని కొలిచారు. అదే సమయంలో నేల గట్టిదనాన్ని తెలుసుకునే పరీక్షలు క్షేత్ర స్థాయిలో చేశారు. అక్కడ నమూనాలు సేకరించి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ఉన్న ల్యాబ్‌లో కూడా వీరు పరీక్షలు చేశారు. సిఎస్ఎంఆర్ఎస్ నిపుణులకు అవసరమైన వివరాలను పోలవరం ప్రాజెక్ట్ ఎంఇఐఎల్ జనరల్ మేనేజర్ ఎ గంగాధర్, డిజిఎంలు మురళి పమ్మి, గుట్టపాటి శంకరయ్య, జలవనరుల శాఖ ఇఇ డి శ్రీనివాస్, డిఇఇలు నిర్మల, శ్రీనివాస్, శేఖర్ బాబు, శివప్రసాద్, మల్లికార్జున అందజేశారు.

వినతిని స్వీకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమ కమిటీ బృందం

ముస్లిం మైనార్టీ సమస్యల పరిష్కారానికి కృషి

- ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమ కమిటీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలోని ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమ కమిటీ కృషి చేస్తోందని కమిటీ చైర్మన్ మహమ్మద్ నాసిర్ అహ్మద్ తెలిపారు. అనంతపురం జిల్లాలో గురువారం ఈ కమిటీ పర్యటించింది. ఈ నేపథ్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి అక్కడి మైనార్టీ విద్యార్థులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు తీరు, మైనార్టీల ఉన్నత విద్యలో ప్రవేశ వివరాలు, హాస్టల్ వసతుల కల్పన ఇతర విద్యాభివృద్ధి సంబంధిత అంశాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించింది. మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన మైనారిటీ ప్రజల నుంచి వివిధ సమస్యలతో కూడిన వినతులను కమిటీ బృందం స్వీకరించింది.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ నాసిర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల స్థితిగతులపై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి ప్రభుత్వపరంగా సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమం కమిటీ అధికారికంగా ఏర్పాటు అయిందని తెలిపారు. స్వీకరించిన వినతులపై కలెక్టర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించి తదుపరి ప్రభుత్వానికి ఆయా సమస్యల పరిష్కారానికి నివేదిస్తామన్నారు. ఎస్‌కెయులో మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు తదితర సమస్యలు చర్యలు అవసరమని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులకు చట్టపరమైన రక్షణతో పాటు మసీదు, చర్చిలకు సంబంధించిన భూ వినియోగ క్రమబద్ధీకరణ పత్రం రెవెన్యూ శాఖ ద్వారా మంజూరుకు, జిల్లాలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, డిఆర్ఒ మాలోలా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ రామ సుబ్బారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

వెలువడినది

శ్రీశ్రీ
సమగ్ర సాహిత్య సమీక్ష
ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు
రూ. 350/-

ప్రజాస్వామ్యం, మానవీయ విలువలు వంటివి పట్టు సడలుతున్న నేపథ్యంలో శ్రీశ్రీ సమగ్ర సాహిత్య సారాన్ని మరోసారి చదవాల్సిన అవసరం వుంది. అందుకే శ్రీశ్రీ సాహిత్యాన్ని సమీక్ష రూపంలో పాఠకులకు అందించాలనే ఆలోచన...

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు

హెచ్ఎన్ఎస్ఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

చెరువులకు నీరివ్వండి

- అనంతపురం హెచ్ఎన్ఎస్ఎస్ కార్యాలయం ఎదుట వైసిపి నిరసన

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి

రాప్తాడు నియోజకవర్గంలోని చెరువులకు, పేరూరు డ్యామ్‌కు హంద్రీనీవా ద్వారా నీరివ్వాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతపురం హంద్రీనీవా కార్యాలయం ఎదుట గురువారం ఉదయం జలదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిపిఐ, ఎపి రైతు సంఘం మద్దతునిచ్చింది. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాభావంతో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని చెరువులు, పేరూరు డ్యామ్‌కు నీరివ్వాలని డిమాండ్ చేశారు.

గతేడాది నీరు ఎక్కువగా వచ్చినా సరైన పద్ధతుల్లో వినియోగించకపోవడంతో ఈ ఏడాది తీవ్రమైన నీటి సమస్య వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్‌లో 861 అడుగుల వరకు నీరుందని, ఈ నీటిని సక్రమంగా అందిస్తే అనంతపురం జిల్లాకు తాగునీటిని అందించడంతో పాటు, చెరువులకు నీరు ఇవ్వచ్చన్నారు. ఈ నిరసనకు మద్దతు తెలిపిన ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు తాగు, సాగునీటిని హంద్రీనీవా ద్వారా అందివ్వాలని డిమాండ్ చేశారు.

BEFORE THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-5)

M.V.C. No.8149/2025

PETITIONER: Sri. J. Suresh

-V/s-

RESPONDENTS: Sri. S. Mohammed & another

NOTICE TO RESPONDENT No.1

To, **Sri. S. Mohammed,** S/o. Shaik Masthan Vali Major, R/o. D.No.3-146-14-6-53, Ammacheruvumitta, Madanapalle Town, Chittoor Dist, Andhra Pradesh- 517 325.

WHEREAS, the petitioner has instituted the above petition against you claiming compensation of Rs.20,00,000/- for the personal injuries sustained by him in a road traffic accident occurred on 16-10-2025 at about 11-30 AM, near Edulavanka, Cheekatimanipalli village, Tanakal mandal, Sri Sathya Sai Dist, Andhra Pradesh with your Lorry bearing registration No. AP-03-TC-0009. Therefore, you are hereby summon to appear in this court in person or by a pleader on **22/10/2026 at 11.00 AM.** to answer the same, failing which the above petition will be disposed off exparte.

Given under my hand and seal of court on this 08/09/2026

By order of the court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru

Sri. T.V. Ramesh, Advocate
'AMMA' 3rd Cross,
Adarshanagar, Malur- 563 130.

IN THE COURT OF THE SMALL CAUSES JUDGE AND M.A.C.T. AT BANGALORE CITY (SCCH-11)

M.V.C.No.8143/2025

BETWEEN: B.Reddy Prasad Babu ...PETITIONER/S

AND: S.Balaji & Another **...RESPONDENTS**

NOTICE TO RESPONDENT No.1

S.Balaji, S/o.S.Subramanyam, Sri Sai Service Station, S.V.Puram, Vadamlapeta, Chittoor District, Andhra Pradesh-517581.

WHEREAS, the above named petitioner have filed the claim petition against you as one of the Respondents, claiming compensation of Rs.10,00,000/- (Rupees Ten lakhs only) together with costs and interest for the injury of the petitioner in a Road Traffic Accident caused by your Innova Car bearing Reg.No. AP-03-BA-9000 on dated 03/03/2025 at about 1.00 P.M. at Muthurkur Cross, on Punganur Road, Pedda Panjani, Chittoor District, Andhra Pradesh. Hence you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the cases on the **14/10/2026 at 11.00 A.M.** in default of your appearance on the day mentioned above, the petition will be heard and determined in your absence.

Given under my hand and seal of the court on 10/09/2026

By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru.

A. SREENIVASAIAH, Advocate
No.14, Basement, Amar Towers
(Behind Olympic Sports)
1st Cross, Gandhinagar
Bangalore-560 009

IN THE COURT OF THE SMALL CAUSES JUDGE AND M.A.C.T. AT BANGALORE CITY (SCCH-11)

M.V.C.No.8142/2025

BETWEEN: T.Kranthi Kumar ...PETITIONER/S

AND: S.Balaji & Another **...RESPONDENTS**

NOTICE TO RESPONDENT No.1

S.Balaji, S/o.S.Subramanyam, Sri Sai Service Station, S.V.Puram, Vadamlapeta, Chittoor District, Andhra Pradesh-517581.

WHEREAS, the above named petitioner have filed the claim petition against you as one of the Respondents, claiming compensation of Rs.20,00,000/- (Rupees Twenty lakhs only) together with costs and interest for the injury of the petitioner in a Road Traffic Accident caused by your Innova Car bearing Reg.No. AP-03-BA-9000 on dated 03/03/2025 at about 1.00 P.M. at Muthurkur Cross, on Punganur Road, Pedda Panjani, Chittoor District, Andhra Pradesh.

Hence you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the cases on **14/10/2026 at 11.00 A.M.** in default of your appearance on the day mentioned above, the petition will be heard and determined in your absence.

Given under my hand and seal of the court on 10/09/2026

By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru.

A. SREENIVASAIAH, Advocate
No.14, Basement, Amar Towers
(Behind Olympic Sports)
1st Cross, Gandhinagar
Bangalore-560 009

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED

అనుబంధం-IV-A (నియమం 9 (1) కు)

...(RLM), మో. నెం. 9515154512, ... (ZRM) మో. నెం. 9886273800

ఈ-వేలం కోసం అమ్మకం కొరకు ప్రజా ప్రకటన (అనుబంధం – IV A) (నియమం 9(1))

[illegible]

వేలం తేది: 28-10-2026
ఈ-వేలం తేదీ: 10-10-2026

[illegible]

R/O Hno: 21/16-A, ... Lan No: APCDP/CUDPA...

...HHFLTDAPVWDVJDAAT86, d) IFSC కోడ్ - HDFC0004989.

[illegible]

ప్రదేశం: తిరుపతి, తేది: 17.09.2026 — సం/- అధీకృత అధికారి — హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్